# బీసీలకు రిక్త 'హస్తం'

- నిజామాబాద్ జిల్లాలో ధోకా చేసిన కాంగ్రెస్ పార్టీ
- లోక్‌సభ స్థానంలో అన్ని చోట్లా అగ్రవర్ణాలకే చోటు
- నిజామాబాద్ అర్బన్‌పై ఎటూ తేల్చకుండా జాప్యం
- సామాజిక న్యాయం పాటిస్తున్న బీఆర్ఎస్



నిజామాబాద్, అక్టోబర్ 28, (నమస్తే తెలంగాణ ప్రతినిధి): బీసీ సంక్షేమం కోసం కృషిచేస్తున్నామని చెప్పుకుంటున్న కాంగ్రెస్ పార్టీ... వారికి ధోకా చేసింది. ఒక లోక్‌సభ నియోజకవర్గం పరిధిలోని ఏడు అసెంబ్లీ స్థానాల్లో కనీసం 2 స్థానాలైనా బీసీలకు అసెంబ్లీ సీట్లు కేటాయించాలని నిర్ణయం తీసుకుని వెనక్కి తగ్గింది. ఇందుకు నిజామాబాద్ లోక్‌సభ స్థానం పరిధిలో జరిగిన తంతు చక్కని ఉదాహరణగా నిలుస్తోంది. అధికార బీఆర్ఎస్ పార్టీ సామాజిక న్యాయాన్ని పాటిస్తూ అన్ని వర్గాల వారికి న్యాయం చేస్తోంది. కాంగ్రెస్ పార్టీ మాత్రం బీసీల మాటెత్తకుండానే రాజకీయం చేస్తూ పబ్బం గడుపుకొంటున్నది. బీసీలు ఎవరైనా అసెంబ్లీ స్థానం కోసం పోటీ పడితే వారిపై లేనిపోని బురద రాజకీయం చేసి బయటికి గెంటి వేస్తున్నారు. నిజామాబాద్ లోక్‌సభ స్థానం పరిధిలో ఏడు అసెంబ్లీ స్థానాల్లో ఇప్పటి వరకు 6 స్థానాలకు మొదటి, రెండు జాబితాల్లో పేర్లు ఖరారయ్యాయి. అర్బన్ నియోజకవర్గంలో ఎవరికి సీటిచ్చేది అన్నది ఎడతెగని ఉత్కంఠగా మార్చారు. ఇక్కడ కూడా ఆ వర్గానికి చోటు దక్కుతుందో లేదన్నది మాత్రం ప్రశ్నార్థకంగానే మారింది. 7 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 6 చోట్ల అగ్రవర్ణాలకే సీట్లు కేటాయించి కాంగ్రెస్ పార్టీ భారీ ఎత్తున బీసీలను వంచించిందంటూ సోషల్ మీడియాలో పోస్టులు గుప్పుమంటున్నాయి.

**ఆశలు గల్లంతు...**

కాంగ్రెస్ పార్టీలో రాజకీయ భవిష్యత్తును వెతుక్కుంటూ పనిచేస్తున్న బీసీలకు ఎనలేని అన్యాయం జరుగుతోంది. ఏండ్లుగా జెండా మోసిన వారిని పక్కన పెట్టి కాంగ్రెస్ పార్టీలో కొత్తగా చేరిన జంపింగ్ జపాంగ్‌లకు చోటు దక్కుతోంది. గతంలో ఇతరత్రా పార్టీల్లో పని చేసి పారాచూట్ నేతలకు మాత్రమే కాంగ్రెస్ పెద్దపీట వేస్తూ ముందుకు సాగుతుండడంపై తీవ్ర అసంతృప్తి రగులుతోంది. రూరల్ నియోజకవర్గంలో బీసీ నేతలు ఎందరో ఉన్నప్పటికీ డా.భూపతిరెడ్డికి, ఆర్మూర్ నియోజకవర్గంలోనూ బీజేపీ నుంచి వచ్చి చేరిన వినయ్ రెడ్డికి టికెట్ కేటాయించారు. బోధన్‌లో మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి, బాల్కొండలో ఇతర పార్టీల్లో కొనసాగి వచ్చిన సునీల్ రెడ్డికి టికెట్లు ఇచ్చారు. జిల్లాలో 5 నియోజకవర్గాలకు ఐదు స్థానాలను బీసీలకు కాకుండా ఇతర వర్గాలకే కేటాయించి కాంగ్రెస్ పార్టీ తన నైజాన్ని చాటుకున్నది. నిజామాబాద్ లోక్‌సభ పరిధిలోకి వచ్చే జగిత్యాలలో ఎమ్మెల్సీ టి.జీవన్ రెడ్డి, కోరుట్లలో జువ్వాడి నర్సింగరావులకు టికెట్లు ఇచ్చారు. ఇందులో ఎక్కడా బీసీ నేతలెవ్వరికీ చోటు దక్కకపోవడం విస్మయానికి గురి చేస్తుండగా కాంగ్రెస్ పార్టీలోని బీసీ నేతలంతా బీఆర్ఎస్‌లో చేరేందుకు సమాయత్తం అవుతున్నారు. ఇప్పటి వరకు అభ్యర్థిత్వాలను ప్రకటించిన ఆరు అసెంబ్లీ స్థానాల్లో బీసీ నేతలు ఉన్నప్పటికీ వారికి అవకాశమే ఇవ్వకుండా కాంగ్రెస్ తొక్కి పెట్టేయడం స్పష్టంగా కనిపిస్తోంది.

**కామారెడ్డిలోనూ అంతే...**

కామారెడ్డి జిల్లా పరిధిలో నాలుగు అసెంబ్లీ స్థానాలున్నాయి. ఇవీ జహీరాబాద్ లోక్‌సభ పరిధిలోకి వస్తున్నప్పటికీ ఇప్పటి వరకు ఇక్కడ కేవలం ఒకే సీటుకు అభ్యర్థిత్వాన్ని కాంగ్రెస్ పార్టీ ఖరారు చేసింది. ఎల్లారెడ్డి నియోజకవర్గంలో మదన్ మోహన్ రావుకు టికెట్ కేటాయించడం ద్వారా ఈ ప్రాంతంలోనూ బీసీ వ్యతిరేక ముద్రను చాటుకుంది. ఈ ప్రాంతంలో బీసీ నాయకులు ఉన్నప్పటికీ కాంగ్రెస్ పార్టీ వారిని కనీసం గుర్తించలేకపోయింది. దీంతో వారంతా ఇప్పుడు సమావేశమై పార్టీ మారేందుకు సిద్ధం అవుతున్నారు. ఇప్పటికే మదన్ మోహన్ రావుకు సీటు కేటాయించడంతో తీవ్ర అసంతృప్తికి గురైన వడ్డేపల్లి సుభాష్ రెడ్డి ఆ పార్టీకి రాజీనామా చేసి స్వతంత్రంగా పోటీకి సై అంటున్నారు. జుక్కల్ నియోజకవర్గం ఎస్సీ రిజర్వుడు స్థానం అయినందున ఇక్కడ అనివార్యంగా ఈ వర్గానికే సీటు కేటాయించాల్సిన పరిస్థితి ఉంది. మిగిలిన కామారెడ్డి, బాన్సువాడల్లోనూ బీసీలకు మొండి చేయి దిశగానే కాంగ్రెస్ పార్టీ పావులు కదుపుతోంది.

## ఎంత పనిచేసినా.. టికెట్ రాకపాయే!

### కాంగ్రెస్ నుంచి టికెట్ ఆశించి భంగపడిన నగేశ్‌రెడ్డి



డిచ్‌పల్లి, అక్టోబర్ 28 : కాంగ్రెస్ పార్టీ నిజామాబాద్ రూరల్ నుంచి టికెట్ ఆశించి భంగపడ్డ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కాటిపల్లి నగేశ్‌రెడ్డి అసంతృప్తికి లోనయ్యారు. చివరి సమయం వరకు రూరల్ టికెట్ కోసం విశ్వప్రయత్నాలు చేసినా టికెట్ రాకపోవడం నిరాశకు గురయ్యారు. దీంతో ఆయన అభిమానులు, కార్యకర్తలు సైతం నిరుత్సాహానికి లోనయ్యారు. డిచ్‌పల్లిలోని కేఎన్ఆర్ గార్డెన్‌లో శనివారం పార్టీ కార్యకర్తలతో నగేశ్‌రెడ్డి ప్రత్యేకంగా సమావేశమయ్యారు. 32 ఏండ్లుగా కాంగ్రెస్ పార్టీ కోసం పని చేసిన తనకు టికెట్ వస్తుందని ఎన్నో ఆశలు పెట్టుకున్నా.. చివరకు అధిష్టానం మొండిచేయి చూపడంతో తీవ్ర నిరాశకు లోనయ్యారు. ఇప్పటివరకు 2009, 2014, 2018 వరుసగా మూడుసార్లు రూరల్ టికెట్ కోసం ఆశించారు. ప్రస్తుతం కూడా టికెట్ రాకపోవడంతో ఆవేదన వ్యక్తం చేశారు. రెండు నెలలుగా రూరల్ నియోజకవర్గంలో గడపగడపకూ కాంగ్రెస్ పార్టీ అన్న నినాదంతో అన్ని గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేసినా చివరకు తనకు మొండిచేయి చూపారన్నారు. పార్టీ మారతారా అన్న ప్రశ్నకు బదులిస్తూ.. టికెట్ ఆశించడం తప్పకాదని, టికెట్ ఎవరికో ఒకరికి వస్తుందని, అధిష్టానం చెప్పినట్లు నడుచుకుంటానని బదులిచ్చారు.

# కాంగ్రెస్‌ను వెంటాడి ఓడిస్తా..

- జిల్లాలోని నాలుగు నియోజకవర్గాల్లో ఆ పార్టీని ఓడిస్తాం
- మదన్‌మోహన్‌ను ఓడించడమే లక్ష్యంగా పనిచేస్తాం
- ఆత్మీయ సమ్మేళనంలో వడ్డేపల్లి సుభాష్‌రెడ్డి హెచ్చరిక
- కాంగ్రెస్ పార్టీ మూడు పదవులకు రాజీనామా



ఎల్లారెడ్డిలో మాట్లాడుతున్న వడ్డేపల్లి సుభాష్ రెడ్డి

ఎల్లారెడ్డి, అక్టోబర్ 28 : జిల్లాలోని నాలుగు నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీని ఓడించి తగిన గుణపాఠం చెబుతామని ఆ పార్టీ టికెట్ ఆశించి భంగపడ్డ వడ్డేపల్లి సుభాష్‌రెడ్డి హెచ్చరించారు. తనకు కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం టికెట్ ఇవ్వకపోవడంతో తీవ్ర ఉద్వేగానికి లోనైన వడ్డేపల్లి సుభాష్‌రెడ్డి.. ఎల్లారెడ్డిలోని ఆయన నివాసంలో కార్యకర్తలు, అభిమానులతో శనివారం ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు. కాంగ్రెస్ పార్టీపై నిప్పులు చెరిగారు. 2018లో నామినేషన్ వేస్తే అదే రోజు రేవంత్ రెడ్డి, జైరాం రమేశ్, డీకే శివకుమార్‌లు తనకు లోక్‌సభకు అవకాశం ఇస్తామని నమ్మించారని తెలిపారు. 2019లో పార్లమెంటు ఎన్నికలు రాగా.. అప్పుడు కూడా మదన్ మోహన్ రావుకే టికెట్ ఇచ్చారన్నారు. దీనిపై గట్టిగా నిలదీస్తే మల్కాజిగిరి నియోజక వర్గంలో పని చేయాలని చెబితే అక్కడ పనిచేశానని చెప్పారు. మదన్ మోహన్ తన ఇంటికి వస్తే తాను నాగిరెడ్డిపేట, పిట్లం, లింగంపేట, గాంధారిలో పనిచేసి నియోజకవర్గంలో నాలుగు వేల మెజారిటీ తీసుకువచ్చినట్లు తెలిపారు. ఆయన క్యాలెండర్లు రూపొందిస్తే మదన్‌మోహన్‌రావు ఫొటో మాత్రమే ఉంటదని, కానీ తాను అంబులెన్సు ఏర్పాటు చేసి దానిపై సోనియా గాంధీ, రాహుల్ గాంధీల, రేవంత్ రెడ్డి, షబ్బీర్ అలీ ఫొటోలు పెట్టి గ్రామగ్రామాన సేవలు అందించినట్లు వివరించారు.తన గొంతులో ప్రాణం ఉన్నంత వరకు మదన్‌మోహన్‌రావును గెలువనివ్వబోనని స్పష్టం చేశారు. తాను రెబల్‌గా నామినేషన్ వేసి ఆయనను ఓడిస్తానని అన్నారు. రేవంత్‌రెడ్డి ఓటుకు నోటు కేసులో జైలుకు పోతే దోమలు కుట్టినా ఆయనతోనే ఉన్నానని గుర్తుచేశారు. ఆయన కోసం కోర్టుకు వెళ్లానన్నారు. తన కుటుంబీకులు, బంధువులు ఎవరు కాలం చేసినా.. నా ప్రజలు, నా పార్టీ అంటూ వెళ్లకుండా తాను ఎల్లారెడ్డికే పరిమితమైనట్లు చెప్పారు. తన కుటుంబ సభ్యులు, కార్యకర్తల అభీష్టం మేరకు తాను బరిలో ఉంటానని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ లాబియింగ్ పార్టీగా మారిందని విమర్శించారు. మదన్ నాన్ లోకల్ అని, ఆయన ఇక్కడ రాజకీయాలు చేస్తే అంగీకరించేది లేదని హెచ్చరించారు. ఆరు గ్యారంటీ పథకాలు అని చెబుతున్న రేవంత్ రెడ్డి.. ఆయన వెంట ఉన్న నలుగురిని దక్కించుకోలేకపోతే ఆయనేమి పీసీసీ చీఫ్ అని ఎద్దేవా చేశారు.

**కాంగ్రెస్ పార్టీ కండువాల దహనం**

ఆత్మీయ సమ్మేళనం అనంతరం కాంగ్రెస్ పార్టీ కండువాలు, పార్టీ ఫ్లెక్సీలను సుభాష్‌రెడ్డి అనుచరులు దహనం చేశారు. కార్యాలయం ఎదుట రేవంత్ రెడ్డి డౌన్ డౌన్, కాంగ్రెస్ పార్టీ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు.

### మదన్ మోహన్ టికెట్‌ను రద్దు చేయాల్సిందే



నియోజకవర్గంలో ఏ ఒక్క సర్పంచ్, ఎంపీటీసీని గెలిపించని మదన్ మోహన్‌కు టికెట్ ఇవ్వడం అన్యాయం. కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం వెంటనే టికెట్ క్యాన్సిల్ చేసి సుభాష్ రెడ్డికి ఇవ్వాలి. మదన్ మోహన్ కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేస్తే కార్యకర్తలుగా ఆయనను ఓడించి తీరుతాం.

–శ్రీనివాస్ రెడ్డి,
కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు

### రేవంత్‌రెడ్డి టికెట్‌ను అమ్ముకున్నాడు..



2018 లో జరిగిన అన్యాయం మరోసారి జరుగదని ప్రకటించిన రేవంత్ రెడ్డి ..ఇప్పుడు ఎన్ని కోట్లకు టికెట్ అమ్ముకున్నాడో చెప్పాలి. అప్పుడు ఎవరూ అడుగకుండానే సుభాష్ రెడ్డికి టికెట్ ఖాయమని చెప్పిన రేవంత్ రెడ్డి ఐదేండ్లు కాంగ్రెస్ పార్టీకి సేవ చేసిన తరువాత మోసం చేశాడు.

–నారెడ్డి మోహన్ రెడ్డి, జడ్పీ ఫ్లోర్ లీడర్

### డబ్బు సంచులకు అమ్ముడు పోయారు



ప్రజలు, పార్టీ కోసం పనిచేసిన సుభాష్ రెడ్డికి టికెట్ ఇవ్వకుండా..కాంగ్రెస్ పార్టీ అధిష్టానం డబ్బులకు అమ్ముడుపోయింది. మల్లికార్జున ఖర్గే ఎల్లారెడ్డి ప్రజలకు క్షమాపణ చెప్పాలి. ఇక్కడ కాంగ్రెస్ అభ్యర్థికి ఓటమి ఖాయం. మేమే గెలుస్తాం.. మీరు ఎల్లారెడ్డికి వచ్చి మళ్లీ సుభాష్‌రెడ్డిని కలవాలి. ఆయనకున్న సైన్యం కాంగ్రెస్ పార్టీ ఓటమే ధ్యేయంగా పనిచేస్తది.

–నర్సింహులు, వైస్ ఎంపీపీ, ఎల్లారెడ్డి

### తగ్గేదేలేదు..



ఇంటింటికీ తిరిగి సుభాష్ రెడ్డిని గెలిపిస్తాం. ఇప్పుడు ఎవరు చెప్పినా తగ్గేదేలేదు. కాంగ్రెస్ పార్టీని భుజం మీద పెట్టుకొని పని చేసిన సుభాష్ అన్నకు టికెట్ ఇవ్వకుంటే ఇక్కడ ఆ పార్టీ గెలిచేది లేనేలేదు. ఇప్పటి నుంచి ఆడోళ్లందరం కలిసి అన్న కోసం పనిచేస్తాం.

భూదవ్వ, కాంగ్రెస్ నాయకురాలు,
బ్రాహ్మణపల్లి, గాంధారి మండలం

## సుభాష్‌రెడ్డికి టికెట్ రాలేదని యువకుడి ఆత్మహత్యాయత్నం

ఎల్లారెడ్డి, అక్టోబర్ 28: కాంగ్రెస్ పార్టీ కోసం పదేండ్లుగా అహర్నిశలు కష్టపడిన సీనియర్ నాయకుడు వడ్డేపల్లి సుభాష్‌రెడ్డికి ఎల్లారెడ్డి టికెట్ కేటాయించకపోవడంతో నాగిరెడ్డిపేట కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు రాకేశ్ ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించాడు. శుక్రవారం రాత్రి ఎల్లారెడ్డిలోని గాంధీచౌక్‌లో పెట్రోల్ పోసుకొని నిప్పంటించే ప్రయత్నం చేస్తుండగా, అక్కడే ఉన్న వారు వారించారు. పదేండ్లుగా పార్టీ కోసం కష్టపడిన సుభాష్‌రెడ్డికి టికెట్ కేటాయించకుండా కాంగ్రెస్ అన్యాయం చేసిందని రాకేశ్ వాపోయాడు. నియోజకవర్గంలోని ప్రతి పల్లెలో తిరిగి.. సుభాషన్నకు అన్యాయం చేసిన కాంగ్రెస్ పార్టీని ఓడించే వరకు నిద్రపోనని వెల్లడించారు.


## నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

**WANTED TEACHERS**

★Wanted Teachers to Teach Nursery to VII (E/M), PET, Vice Principal, Principal, Office boy, Clerk, Incharges, Contact (Saloora, Bodhan) Cell: 9948378237

NTZ-318467

**FOR LEASE/RENT**

★కంఠేశ్వర్, బైపాస్ రోడ్ సమీపంలో రీమాద్యురేషన్ న్యూ ఇండస్ట్రీయల్ షెడ్ (30X48) మరియు 600Sft స్టోర్ రూం, లీజుకు ఇవ్వబడును. 32HP కరెంటు సదుపాయం కలదు. సెల్: 94404 99958.

NTZ-308990

**CHANGE OF NAME**

★I, SYED MOIZ MY Spouse Name NOOTIN (Old Name) R/o. H.No.4-7-8/C, Islampura, Kamareddy Town& Dist. I Have Changed My Spouse Name As NUREEN BEGUM(New Name). For Re-issue of My Passport.

NTZ-318444

**CHANGE OF NAME**

★I, SYED IRFAN SYED SAJIDUDDIN S/o. SYED SAJIDUDDIN (Old Name) R/o. H.No. 5-8-383/E, Ashok Nagar Colony,Kamareddy Town& Dist. Shall Henceforth be Known As SYED IRFAN SAJIDUDDIN (New Name). For Re-issue of My Passport.

NTZ-318444

**WANTED**

★రామకృష్ణ గ్రూప్ (TS & AP No. 1) Hyd., VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు వర్కర్లు (M/F) కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు కమీషన్: 5,000/-. Ph: 9281452833, 6281208600.

NT-320535




**BUSINESS OFFER**

★ప్రముఖ కంపెనీలో.. ఇన్వెస్ట్‌మెంట్ పార్టనర్‌గా నెలకు మీ పెట్టుబడిపై 10% డివిడెండ్, ప్రతిరోజు ఆదాయం, 24/7 any time బ్యాంక్ ద్వారా విత్ డ్రా. Free ట్రైనింగ్: 9392870811.

NT-318050-All

**WANTED**

★ఒక ప్రముఖ సర్వే సంస్థలో తెలంగాణ ఎలక్షన్ క్యాంపెయిన్ & సర్వే చేయుటకు రాజకీయ అవగాహన కలిగిన వెండార్స్ (500+టీం మెంబర్స్) కావలెను. సంప్ర: 7396856819, 7386886819.

NT-320424

**PLOT FOR SALE**

★హైదరాబాద్, హయత్‌నగర్, పెద్ద అంబర్‌పేట్, కొహేడ, జనచైతన్య, బాటసింగారం శ్రీమిత్రలో ప్లాట్లు కొనబడును/ అమ్మబడును, నో Brokers. Ph: 9666912111, 7995005999.

NT-318030

**PLOT FOR SALE**

★**Nizamabad, Near Water Tank,** Laxmi Priya Nagar, Behind Vijay Public School 220 Sq.yds. Open Plot for Sale. Call: 9848891372, 9423451827, 8247454964.

NT-477

**CHANGE OF NAME**

★**I, RUGH MATH, Resident of 1-4-724,** Ambedkar Chowrasta, Bodhan, Nizamabad District-503 185, TS. Changed My Name to RAGHUNATH DIDEL, S/o. Ramdeen Ram Didel.

NT-320762

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.